

సుధాకర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దివంగత మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావుకు నివాళి

దేవరుప్పుల, మార్చి 5: దివంగత పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావు ప్రథమ వర్ధంతి హైదరాబాద్‌లోని దాస్పల్ల హోటల్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దివంగత సుధాకర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు అత్యంత సన్నిహితుడైన సుధాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఇటు వైద్యంలో, అటు ప్రజాసేవలో అందుబాటులో ఉంటూ సౌమ్యుడిగా పేరుతెచ్చుకున్నారని గుర్తు చేశారు. సుధాకర్‌రావు కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి అవినీతిపై డీఎల్‌పీవో విచారణ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 5 : స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీగా ఏర్పడక ముందు మండలంలోని శివునిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన తిరునగిరి శ్రీకాంత్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో బుధవారం డీఎల్‌పీవో వెంకట్ రెడ్డి విచారణ చేపట్టారు. శివునిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రూ.30 లక్షలు సొంతానికి వాడుకున్నాడని ఇదే గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కి సస్పెండ్ అయిన కుర్ర చిరంజీవి భార్య ఉమారాణి ఈ నెల ఒకటిన కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా జిల్లా కలెక్టర్, డీపీవో ఆదేశాల మేరకు డీఎల్‌పీవో వెంకట్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి పాపయ్య, ఎంపీవో నర్సింగరావుతో కలిసి విచారణ చేపట్టారు. దీనిపై ఉన్నతాధికారులకు విచారణ నివేదిక అందిస్తానని వెంకట్‌రెడ్డి తెలిపారు.

కడవెండిలో విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

క్రీడాదుస్తులతో పాఠశాలల విద్యార్థులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 5 : మండలంలోని కడవెండిలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డీఎస్‌రెడ్డి ఇండస్ట్రీస్ అధినేత కిరణ్‌రెడ్డి క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. బుధవారం తన మాతృమూర్తి దుగ్గింపూడి నిర్మల వర్ధంతి సందర్భంగా 200 మంది విద్యార్థులకు వీటిని అందించారు. అనంతరం విద్యార్థులు క్రీడాదుస్తులు ధరించి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నల్లనాగుల రాజు, బూర రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను దాతలు ప్రోత్సహిస్తే వారి ప్రతిభను వెలికతీయొచ్చన్నారు. చదువులోనూ మరింతగా రాణిస్తారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

★OT-TECHNICIANS (Exp.), PHARMACY (Exp.), LAB-TECHNICIANS (Exp.), DHOBI Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm.
NTW-488

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

CHANGE OF NAME

★I, SURINENI SHYLAJA, H.No. H.No. 31-3-2244, Shyamala Durgadas Colony, Behind Shyamala Gardens, 100 fts. Road, Waddepally, Hanamkonda, Hanumakonda District-506370 T.G., Have changed my name from HARIDASYAM SHYLAJA to SURINENI SHYLAJA for all Purposes.
NTW-000

CHANGE OF NAME

★I, PULLA SONY W/o GODISELA PRAKASH, R/o H.No. 2-11-493, Near Masjid, Vidyaranyapuri, Dist. Hanamkonda, TG– 506009. Here by declaring that I have Changed my name from SONY GODISELA to PULLA SONY for all Purposes.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, CHEERLA SHYAM R/o. H.No. 5-11-1082, Pochammakunta, Naimnagar, Hanamkonda, Hanumakonda Dist. My name Changed from SHYAM SHEERLA to CHEERLA SHYAM for all purposes.

CHANGE OF NAME

I, HAFSA KULSUM R/o. H.No.30-2-968, Nehrunagar, Madikonda Village, Kazipet Mandal, Hanumakonda Dist., 506 142, My name Changed from GAJAWELLI SHIRISHA to HAFSA KULSUM for all purposes.

CHANGE OF NAME

★I, THATIKONDA ANUSHA R/o H.No. 3-10-31/1, Reddy Colony, Hanamkonda Mandal, Hanumakonda Dist., 506 001. Here by declaring that I have Changed my name from ALLENKI HARSHINI, W/o. ALLENKI NAVEEN to THATIKONDA ANUSHA for all Purposes.
NTW-000

CHANGE OF NAME

★I, ALLENKI NAVEEN, H.No. 3-10-31/1, Reddy Colony, Hanumkonda, Hanumakonda District-506001. T.G., Have changed my name from KUMAR A NAVEEN to ALLENKI NAVEEN for all Purposes.
NTW-000

CHANGE OF NAME

★I, DUMPALAPELLI BHASKER H.No. H.No. 6-3-132, Brahamanwada, Near Vidyaniketan High School, Hanamkonda, Hanumakonda District-506001 T.G., Have changed my name from BHASKAR RAMLU DUMPAL PILLI to DUMPALAPELLI BHASKER for all Purposes.
NTW-000

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- తొలిరోజు జిల్లాలో 95.46 శాతం మంది విద్యార్థులు హాజరు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

జనగామలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, మార్చి 5 : ఇంటర్మీడియట్ ఫస్టియర్ థియరీ వార్షిక పరీక్షలు బుధవారం జిల్లాలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు 17 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్–1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 4,481 మంది హాజరుకావాల్సి ఉండగా, 4278 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్ రెడ్డి తెలిపారు. 203 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 95.46 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్షల తీరును ఇంటర్ పరీక్షల నిర్వహణ జిల్లా కమిటీ చైర్మన్, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్ట్రైబ్ విధానం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా క్షుణ్ణంగా విద్యార్థులను తనిఖీ చేయాలని సూచించారు. గురువారం ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు థియరీ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనున్నాయి. సెకండ్ ఇయర్ విద్యార్థులు 4694 మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

దేవరుప్పులలో ..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 202 మంది పరీక్ష రాయాల్సిఉండగా వీరిలో 28 మంది గైర్హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ అరుణాకర్ తెలిపారు. రెండో సంవత్సరం విద్యార్థులు 180 మంది గురువారం పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా కొడకండ్ల గురుకుల కళాశాల అధ్యాపకురాలు నాగమణి వ్యవహరించారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా 253 మంది విద్యార్థులకుగాను 248 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఐదుగురు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తెలిపారు. జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై దూలం పవన్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులకు పోలీసుల చేయూత

జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను తరలిస్తున్న పోలీసు అధికారులు

జనగామ చౌరస్తా, మార్చి 5 : ఇంటర్ విద్యార్థిని సకాలంలో పరీక్షా కేంద్రానికి పోలీసులు తరలించి మానవత్వాన్ని చాటుకున్న ఉదంతం బుధవారం జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఇంటర్ ఫస్టియర్ థియరీ వార్షిక పరీక్షకు హాజరుకావడానికి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌వీ కళాశాలకు చెందిన విద్యార్థిని సునీత పొరపాటున తను పరీక్ష రాయాల్సిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల సెంటర్‌కు బదులుగా ప్రెస్టన్ జూనియర్ కళాశాల సెంటర్‌కు చేరుకుంది. హాల్ టికెట్ నంబర్‌ను సరి చూసుకునే క్రమంలో సదరు విద్యార్థిని జరిగిన పొరపాటును గ్రహించి ఆవేదనతో అక్కడే నిలబడి నిస్సహాయ స్థితిలో ఉండగా, విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై భరత్ విద్యార్థినిని తమ వాహనంలో ప్రెస్టన్ జూనియర్ కళాశాల నుంచి కిలో మీటర్‌కు పైగా దూరంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పరీక్ష కేంద్రానికి సకాలంలో చేర్చారు. జనగామ అర్బన్ పోలీసులు స్పందించిన తీరుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : కేటాయించిన పరీక్షా కేంద్రానికి కాకుండా మరో కేంద్రానికి వెళ్లి అయోమయం స్థితిలో ఉన్న విద్యార్థినిని సీఐ వేణు తన వాహనంలో తరలించి చేయూతనిచ్చారు. ధర్మారం గ్రామానికి చెందిన బీ అజయ్ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాజేందుకు మోడల్ స్కూల్ కేంద్రానికి వెళ్లాల్సి ఉండగా, సోషల్ వెల్ఫేర్ కళాశాలకు వెళ్లాడు. హాల్ టికెట్, సెంటర్ పరిశీలించిన అనంతరం పొరపాటు జరిగిందని గ్రహించి ఆవేదన చెందాడు. గమనించిన సీఐ వేణు విద్యార్థి అజయ్‌ని తమ వాహనంలో మోడల్ స్కూల్ సెంటర్‌కు తరలించి పరీక్ష రాసేలా చూశారు. దీంతో పోలీసులకు పలువురు కృతజ్ఞతలు తెలిపాడు. పరీక్ష రాసే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే వస్తే గందరగోళం ఉండదని, ప్రశాంతగా పరీక్ష రాయొద్దని సీఐ వేణు తెలిపారు.

ప్రభుత్వ దవాఖానలో యూడీఐడీ విభాగం ఏర్పాటు చేయాలి

వైద్యాధికారులతో మాట్లాడుతున్న పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, మార్చి 5 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దివ్యాంగుల సౌకర్యార్థం యూడీఐడీ విభాగం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. యూడీఐడీ విభాగం ఏర్పాటు చేయడానికి 2వ అంతస్తును పరిశీలించారు. కుష్టు, వినికిడి లోపం, దృష్టిలోపం, శారీరక, మానసిక వైకల్యం విభాగాలకు చెందిన వైద్యాధికారులు, సిబ్బంది గురించి వివరాలను ఆరా తీశారు. పింకేశ్ కుమార్ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ విధానానికి బదులు నూతనంగా జిల్లాలో అర్హులైన ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ కార్డు నంబర్‌ను కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

డీజేలు వినియోగిస్తే సీజ్ చేస్తాం : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 5 : వివాహాలు, ఇతర వేడుకల్లో డీజే సౌండ్స్ వినియోగిస్తే సీజ్ చేస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ వేణు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డీజే సౌండ్స్ మూలంగా వృద్ధులు, చిన్నారులకు ఇబ్బంది కలుగుతున్నదన్నారు. మరోవైపు టెన్త్, ఇంటర్‌తోపాటు పోటీ పరీక్షలు రాసే వారికి చదువుకోవాలంటే డీజే సౌండ్స్‌ను ఉపయోగించొద్దని సూచించారు. అనుమతులు లేకుండా డీజే సౌండ్స్‌ను ఉపయోగిస్తే డీజే యజమానులు, ఆపరేటర్లపై, ఉపయోగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

16న స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 5 : ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్‌కు రానున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రూ.800 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. వంద పడకల ఆస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నవాబ్‌పేట వరకు కెనాల్ సీసీ లైనింగ్, రూ.4కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లు, మూడు సబ్ స్టేషన్లు, డీఈ ఆఫీస్, బంజారా భవన నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ధర్మసాగర్ మండలం రాయగూడెంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభిస్తారని, ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తారని వివరించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం మాట్లాడుతారని తెలిపారు.

బాల్య స్మృతులను గుర్తు చేసిన 317 జీవో

మల్లారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 5 : గత సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన 317 జీవో మూడేళ్లుగా తన బాల్య స్మృతులను గుర్తు చేసిందని స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం ఎంపీపీయస్ పాఠశాల రిటైర్డ్ హెచ్ఎం వట్టే మల్లారెడ్డి అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం బుధవారం పాఠశాల హెచ్ఎం చైతన్య అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల పదవీ కాలాన్ని గత సీఎం కేసీఆర్ మూడేళ్లు పెంచడంతో పాటు 317 జీవో తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ జీవో ద్వారా తన స్వగ్రామమైన ఇప్పగూడెంలో 1969లో పలక పట్టి చదువుకున్న పాఠశాలలో హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. విద్యార్థులు పాఠాలు చెబుతుంటే తన చిన్నానాటి బాల్య స్నేహితులు, గురువులు గుర్తుకు వచ్చారని అన్నారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ పలక పట్టిన చోటే మల్లారెడ్డి ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. మూడేళ్లలో పాఠశాలను అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొమురయ్య, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కే మహిపాల్‌రెడ్డి, నూకల ఎల్లారెడ్డి, ఏసీజీ రవికుమార్, డీసీఈబీ చంద్రబాను, రఘూజీ, గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదిశెట్టి శ్రీనివాస్, కొల్లూరు ప్రకాశం, రజియా పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 5 : వచ్చే విద్యా సంవత్సరం 2025–26 పునః ప్రారంభంలోపు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏకరూప (యూనిఫామ్) దుస్తులు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులు, ఏపీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో ఏకరూప దుస్తులు కుట్టించాలని తెలిపారు. దర్జీలకు కుట్టుపై శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖ, ఆదర్శ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మొత్తం 39679 మందికిగాను రెండు జతల ఏకరూప దుస్తులకు రూ.62 లక్షల 51 వేల 260 ఖర్చు యిందని తెలిపారు. సమావేశంలో డీఆర్డీవో వసంత, చాకలి ఐలమ్మ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, డీడబ్ల్యువో ఫ్లోరెన్స్, ఎస్సీ, బీసీ సంక్షేమశాఖ అధికారులు విక్రమ్, రవీందర్ పాల్గొన్నారు.

హిమ్మత్‌నగర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

జఫర్‌గఢ్, మార్చి 5 : మండలంలోని హిమ్మత్ నగర్‌లో ఉచిత పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించి టీకాలు వేశారు. ఉప్పుగల్లు పశు వైద్యాధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ పశువులకు కృత్రిమ గర్భధారణతో దూడలు మాత్రమే జన్మిస్తాయన్నారు. గోపాలమిత్ర సాంబరాజు రవి గత యేడాది గుండెపోటుతో మృతి చెందాడన్నారు. దీంతో మృతుడి సతీమణి దివ్యను గోపాత మిత్రగా నియమించారని తెలిపారు. కార్యక్రమంలో వీఏకే మంజుల, సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రలు గుజ్జిరి రాజు, చిలువేరు నగేశ్, రమణాచారి, సంపత్, గోపాల్, రజిత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా స్వయంపాలన

వెల్ది, ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన స్వయంపాలనలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

రఘునాథపల్లి మార్చి 5: మండలంలోని వెల్ది ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించవచ్చన్నారు. తద్వారా విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, సారయ్య, శారద పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని ఇందిరా నగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. హెచ్ఎంగా సందీప్, ఉపాధ్యాయులుగా శ్రీజ, కే తేజ, ధనుష్, కౌషిక్ వ్యవహరించి పాఠాలు బోధించారు. ఎంఈవో కొమురయ్య బహుమతులను అం దించారు. ఉపాధ్యాయుడు రాజు, ఎమ్మార్సీ గిరి, అంగన్‌వాటీ టీచర్ సరోజ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారని తెలిపారు. హెచ్ఎంగా శవనబోయిన నవీన్, ఆర్‌జేడీగా ఇంతల సాత్విక, డీఈవోగా ఎర్ర సాత్విక, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారిగా తాటికాయల య శ్వంత్, ఎంఈవోగా తాటికాయల పాల్సన్ రాజు, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, జితేందర్, ఉపేందర్, వనజాత, వంశీ కృష్ణ, మాధవి, ప్రశాంత పాల్గొన్నారు.

హిమ్మత్‌నగర్ స్కూల్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

తరిగొప్పుల, మార్చి 5: పదో తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజయోస్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెన్త్ పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై విద్యార్థులు పట్టు సాధించేలా సాధన చేయాలన్నారు. రేపటి నుంచి జరిగే ప్రీ–ఫైనల్ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. సమయాన్ని వృథా చేయొద్దని, పరీక్షలో ప్రతి ప్రశ్నకు సమాధానం రాయాలన్నారు. ప్రణాళికా బద్ధంగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీఈవో రమేష్, ఎంపీడీవో దేవేందర్, జీసీడీవో గౌసియా బేగం, ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో జానకీదేవి, ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు 200 మంది హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 5 : జనగామలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల (అటానమస్)లో బుధవారం తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ), ప్లేస్‌మెంట్ సెల్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరిగిన మేళాకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 80 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య తెలిపారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందిస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

రఘునాథపల్లి, మార్చి 5: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని లయన్స్‌క్లబ్ జీఎస్టీ కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందించారు. లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అధ్యక్షత వహించగా రమణారెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లియో కోఆర్డినేటర్ సుభాష్, లయన్స్‌క్లబ్ మండల కార్యదర్శి కరింకొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ పాల్గొన్నారు.

నీర్మాల సబ్ స్టేషన్‌కు అదనపు లైన్

దేవరుప్పుల, మార్చి 5: మండలంలోని సింగరాజుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని నీర్మాల సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరాఫరాలో అంతరాయం లేకుండా రూ.18 లక్షల వ్యయంతో అదనపు విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. బుధవారం దీనిని ట్రాన్స్‌కో ఆపరేషన్ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి సీజన్‌లో భాగంగా సింగరాజుపల్లి నుంచి ప్రస్తుతమున్న లైన్‌కు అదనంగా నీర్మాల సబ్‌స్టేషన్ వరకు మరో 33 కేవీ లైన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల సబ్ డివిజన్ ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈ నర్సింహులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గంతో రవిగౌడ్

పాలకుర్తి, మార్చి 5: సోమేశ్వర ఆటో యూనియన్ జనగామ రూట్ అధ్యక్షుడిగా మండలంలోని తొర్రూరుకు చెందిన గిరగాని రవిగౌడ్‌ను ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆటో యూనియన్